నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,23 జూన్ 2024

నూతన డిజిపికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పి

మంగళగిరి/ఏలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపిగా పదవీ బాధ్యత లను స్వీకరించిన సిహెచ్ ద్వారకా తిరుమలరావును ఏలూరుజిల్లాఎస్పీ డి.మేరీ ప్రశాంతి శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.గుంటూరు జిల్లా మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో కలుసుకున్నారు.

హైకోర్టు జడ్జి జస్టిస్ కృష్ణమోహన్‌కు స్వాగతం

ఏలూరు,మేజర్ న్యూస్: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ అధికారుల వర్క్ షాప్‌కు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమ కుమార్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్. బి.కృష్ణమోహన్‌కు ఏలూరు ఆర్డివో ఎన్ఎస్ కె ఖాజావలి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయమూర్తులు, ఏలూరు బార్ అసోషియేషన్ సభ్యులు ఎ.విజయకుమార్, న్యాయవాదులు,తదితరులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు.

ఏలూరు జిల్లా కలెక్టర్‌గా వెట్రి సెల్వి

ప్రసన్న వెంకటేష్‌ను జిఏడీకి రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశం

ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లా కలెక్టర్‌గా కె.వెట్రి సెల్విను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం రాత్రి ఆదేశాలు జారీ చేసింది. ఆమె ఇప్పటివరకు ఉమెన్ డెవలప్మెంట్,చైల్డ్‌వెల్ఫేర్ డైరెక్టర్‌గా పని చేశారు. ఏలూరు జిల్లా కలెక్టర్‌గా ఇప్పటివరకు కొనసాగిన వె.ప్రసన్న వెంకటేష్ ను అమరావతిలోని సాధారణ పరిపాలన శాఖకు రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.కాగా ఆయన గతంలో విజయవాడ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించారు. ఆయనకు అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమైన బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన సచివాలయానికి వెళ్లవచ్చని సమాచారం.

న్యాయాధికారులకు చట్టాలపై మరింత అవగాహన

– రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్

ఏలూరు,మేజర్ న్యూస్: చట్టాలపై న్యాయమూర్తులకు విజ్ఞానాన్ని మరింత పెంచడానికి న్యాయఅధికారుల వర్క్ షాపులు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమ కుమార్ అధ్యక్షతన జిల్లాలోని న్యాయమూర్తులకు చట్టాలకు సంబంధించిన వివిధ అంశాలపై వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు జడ్జి ,పశ్చిమగోదావరి జిల్లా అడ్మినిస్ట్రేట్ జడ్జి బి.కృష్ణమోహన్, రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎవి శేషసాయి ఆధ్వర్యంలో న్యాయ అధికారుల వర్క్ షాప్ జరిగింది.ఈ సందర్భంగా జస్టిస్ బి.కృష్ణమోహన్ మాట్లాడుతూ న్యాయ అధికారులకు ప్రామిసరినోట్ దావాలలో అమలు, పిటీషన్(ఈపి) పైన చట్టాలపై స్థూలమైన, విధానపరమైన ఎప్పటికప్పుడు అవసరమని భావించే ఇతర అంశాలపైన న్యాయ విజ్ఞానంతో సన్నద్ధం చేయడానికి వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వర్క్ షాప్ నందు రిసోర్స్ పర్సన్ రిటైర్డ్ న్యాయమూర్తి, ఎపిఎటి మాజీ చైర్మన్ వై.వి.రామకృష్ణ ఎగ్జిబిషన్ ఆఫ్ డిగ్రీ ఫర్ ఎవిక్షన్ అండ్ డెలివరీ, డిటర్మినేషన్ అనే చట్టాలు ఎప్పటికప్పుడు మారుతున్న సవరణలపైన అవగాహనసదస్సులో న్యాయమూర్తులకు వివరించారు. ఈవర్క్‌షాప్‌లో ఉమ్మడి పశ్చిమగోదావరి న్యాయమూర్తులు పాల్గొన్నారు.

ప.గో.జిల్లా కలెక్టర్‌గా నాగరాణి

భీమవరం,మేజర్‌న్యూస్ :రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లను బదిలీ చేస్తూ సాధారణ పరిపాలన శాఖ ఆదేశాలు జారీ చేసింది.దీనిలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌గా ఇప్పటివరకు పని చేసిన సుమిత్ కుమార్ గాంధీని చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా నియమించారు. పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్గా టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా పని చేస్తున్న సి.నాగరాణిని నియమించారు.

శిలాఫలకం ధ్వంసంపై వైసిపి నేతల ఫిర్యాదు

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: స్థానిక శివాలయం రోడ్ మార్గము ప్రక్కన గ్రామం ప్రజలకు ఉపయోగించు నిమిత్తం వేసిన మంచినీటి బోరును అప్పటిమాజీశాసనసభ్యులుతలారి వెంకట్రావు శంకుస్థాపన చేశారు.అందు నిమిత్తం శిలాఫలకాన్ని వైయస్సార్సీపి నాయకులు ఏర్పాటు చేశారు. 21వ తేదీ రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆ శిలాఫలకాన్ని శిథిలం చేశారు.దీనితో గ్రామ పార్టీ నాయకులు స్థానిక ఎస్సై సతీష్‌కు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ క్రమంలో గ్రామ వైఎస్ఆర్సిపి ప్రెసిడెంట్ ఏ ఏసుబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు ఉక్కుర్తి వెంకటరావు,రుద్రశివాజీ,పొన్నమాల ఉమామహేశ్వరరావు ,పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, చిలుకూరి సుబ్రమణ్యం ,ధూళిపాల ప్రసాదు,ఎన్ప్రసాద్,వైఎస్ఆర్సిపి నాయకులు ఉన్నారు.

మహిళకు ధర్మారావు ఫౌండేషన్ కుట్టుమిషన్ అందజేత

పాలకొల్లు,మేజర్‌న్యూస్: టిడ్కో గృహాల సముదాయ కాలనీలో నివాసం ఉంటున్నమహిళ గంటాసాయి లక్ష్మికి ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ అందజేశారు. ఇటీవల ఆ కాలనీ నివాసియులను కలిసి సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడును ఆ మహిళ కలిసి తన కుటుంబ పోషణకు ఆర్థికంగా ఆదుకునేలా కుట్టు మిషన్ ఇప్పించమని కోరింది. దీనిపై స్పందించిన ఆయన ఇస్తానని మాట ఇచ్చారు. అందులో భాగంగా ఫౌండేషన్ సభ్యుల ద్వారా కుట్టు మిషన్ అందజేశారు.ఈసందర్భంగాఆమెమంత్రి రామా నాయుడుకు కృతజ్ఞతలువ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఫౌండేషన్ సభ్యులు రావురిఅప్పారావుపీతల(శ్రీనివాస్, మేడిశెట్టి కేశవ, గుగ్గిళపురామకృష్ణ,రాష్ట్రటీడీపీకార్యదర్శిపెచ్చేట్టి బాబు,పాల కొల్లుపట్టణ టీడీపి అధ్యక్షులు గండేటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో షాపులకు వేలంపాట

నర్సాపురం,మేజర్ న్యూస్: పట్టణంలోని మండ సత్యనారాయణ మూర్తి, ఫిష్ మార్కెట్ లోని షాపుకు, అంబేద్కర్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లోని రెండు షాపులకు వేలంపాట నిర్వహించినట్టు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మండా సత్యనారాయణమూర్తి ఫిష్ మార్కెట్‌లోని షాప్ నెంబర్ 10కి వేలంపాట నిర్వహించగా పొన్నపల్లి సత్యవతి అధిక ధరకుపాడినట్లు తెలిపారు.ఈ షాప్‌కు ప్రభుత్వ ధరనెలకు4,967 నిర్ణయించగా సత్యవతి6వేలకు పాడినట్లు తెలిపారు.

జీఎస్టీ 18%తో కలిపి 7,080 రూపాయలకు లబ్ధిదారునికి కేటాయించను న్నట్లు తెలిపారు. అంబేద్కర్ మున్సిపల్ కాంప్లెక్స్ నందు రూమ్ నెంబర్ 2 ను ప్రభుత్వ ధర7,500 నిర్ణయించగా, కే యం అహ్మద్ 8వేలకు పాడినట్లు జీఎస్టీ 18శాతంతో కలిపి 9,440 రూపాయలకు నెలసరి అద్దెగా పాటదారునికి కేటాయించనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ మున్సిపల్ కాంప్లెక్స్ నందు షాప్ నెంబర్ 3కు వేలంపాట నిర్ణయించగా ఇజ్జతున్నీష అధిక ధరకు పాడినట్లు కమిషనర్ తెలిపారు. 7,529 రూపాయలకు ప్రభుత్వ ధర నిర్ణయించగా,8వేలకు పాడినట్లు తెలిపారు. జిఎస్టి 18 శాతంతో కలిపి 9,440గా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.కౌన్సిల్ ఆమోదంతో పాటదారులకు షాపులు కేటాయించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ అధికారి ఎస్వి రామారావు, ఆర్ఐఏ నానాజీతదితరులు పాల్గొన్నారు.

చిన్న వెంకన్న సేవలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల

ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: చిన్న వెంకన్న ఆలయానికి శనివారం ఉదయం ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మ రాజు విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు పండితులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలుకుగా బంగారు వాగుతున్న ప్రవేశించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండలంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి ప్రసాదాలను అందజేశారు. ఆలయ డిఇఓ స్వామి వారి జ్ఞాపికను అందించారు. ఈ క్రమంలో ఆలయ సూపర్డెంట్ రమణ రాజు సిబ్బంది ఉన్నారు.

వేతన సవరణ చేయాలి

కేంద్ర మంత్రి వర్మకు బిఎంఎస్, బీహెచ్ఈఎల్ కార్మికుల వినతి

భీమవరం,మేజర్‌న్యూస్: బిఎంఎస్, బీహెచ్ఈఎల్ కార్మిక సంఘం ప్రతినిధులు, కార్మిక సంఘ నాయకులు కేంద్ర ఉక్కుభారీ పరిశ్రమల శాఖామంత్రి భూపతి రాజు శ్రీనివాస్‌వర్మనుకలిశారు. 12 సంవత్స రాలుగా ఆగిఉన్న వేతనసవరణ విషయంపైరా మెటీరియల్ అందు బాటు కోసం ప్లాంట్ని ఎన్ఎండిసిలో లేదా సేయిల్‌లో కలిపే విషయం,రుణాల వడ్డీలు లను సంవత్సరం పాటు మారటోరియం విధించాలని కోరారు.కేంద్రమంత్రిమాట్లాడుతూ సమస్యలను పరిష్కారం తీసుకువెళ్తానని అన్నారు. ఈకార్యక్రమంలో బిఎంఎస్ జనరల్ సెక్రెటరీ రామస్వామి,బిఎంఎస్ ప్రెసిడెంట్,హరీష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

టైలర్స్ అసోసియేషన్‌కు రూ.50వేల నగదు సహకారం

కొయ్యలగూడెం,మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షులు జేష్ట. రామకృష్ణారావు కుమారుడు పుట్టినరోజు సందర్భంగా శ్రీ విలియం హెూం గణపతి రామ టైలర్స్ అసోసియేషన్ వారికి 50 వేల రూపాయలు నగదును రామకృష్ణారావు అందజేశారు. ఫిబ్రవరి 28వ తేదీన జరిగిన టైలర్స్ డే రోజున ముఖ్య అతిథిగా హాజరైన ఆయన టైలర్ల స్థితిగతులను తెలుసుకొని వారి అభివృద్ధికి టైలర్‌ల సంఘానికి 50వేల రూపాయలు అందజేస్తానని తెలపడం జరిగింది. రామకృష్ణారావు కుమారుడు శ్రీరామ్ పుట్టినరోజు సందర్భంగా ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న వినాయకుని ఆలయం వద్ద టైలర్ల సంఘ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇచ్చిన మాట ప్రకారం 50వేల రూపాయల చెక్కును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి చేతుల మీదుగా టైలర్ సంఘ అధ్యక్షుడు తాడిగడప ఆంజనేయరాజుకు, టైలర్ సంఘ సభ్యులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మట్టా.సూర్యచంద్రం, ముప్పిడి.చిన్నబాబు, టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు దొడ్డపనేని. దుర్గాదేవి, కొత్త.రమ, చెప్పుల మధుబాబు, టైలర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పోలీస్ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి

– నూతన డిజిపికి ఎమ్మెల్యే చింతమనేని

ఏలూరు,మేజర్ న్యూస్: వైసిపి పాలనలో గాడి తప్పిన పోలీస్ వ్యవస్థను క్షేత్ర స్థాయిలో ప్రక్షాళన చేయాలని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావును ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. మంగళగిరిలోని డిజిపి కార్యాలయంలో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ద్వారకాతిరుమలరావుతోమర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. నూతనంగా డిజిపిగా భాధ్యతలుతీసుకున్నద్వారకా తిరుమలరావును దుశ్శాలువతో సత్కరించి,పుష్ప గుచ్చం అందించి ప్రభాకర్ శుభాకాంక్షలుతెలిపారు.ఈసందర్భంగాదెందులూరు నియోజకవర్గంలో గతంలో జరిగిన పలు అంశాలపై రాష్ట్ర డీజీపీకి వివరించారు.

కళాకారులకు హరివిల్లు సత్కారం

పాలకొల్లు,మేజర్ న్యూస్: స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాల్ నందు హరివిల్లు వారి ఆధ్వర్యంలో సామాజిక సేవకులు కళాకారులకు సత్కార కార్యక్రమం నిర్వహించారు, తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ నాటక కళాకారులు బుద్దాల వెంకట రామారావు ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక నాటక పరిషత్ సమాఖ్య అధ్యక్షులు వీరు ఎన్నో పౌరాణిక నాటకాలు నటించి యావత్తు ప్రపంచానికే సుపరిచితులు, కాగా లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ ఘట్టం మాణిక్యాల రావులను ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో వంగా నరసింహారావు, ఎర్రం శెట్టి వెంకటరత్నం, లయన్ పాపారావు నాయుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్నే నా రోజా రమణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీశ్రీశ్రీ దేవాల మహర్షి జయంతి వేడుక

నర్సాపురం,మేజర్‌న్యూస్ : దేవాంగ కుల మూల పురుషుడైన శ్రీశ్రీశ్రీ దేవల మను బ్రహ్మ స్వామి వారి జయంతి వేడుక పట్టంలోని 12 వ వార్డు పడుగుల తోటవద్ద శ్రీ చౌడేశ్వరి దేవి దేవాంగ సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్ష కార్యదర్శులుబల్ల రమేష్ కుమార్. దేశెట్టి సత్యనారాయణల ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ కార్పోరేషన్ మాజీ సభ్యులు మావూరి సత్యనారాయణ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గోరు సత్తిబాబు, రాష్ట్ర దేవాంగ కమిటీ సభ్యులు కనకం వరప్రసాద్,పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఒగ్గు సత్యనారాయణ,కర్ణి భత్తుల సంఘం అధ్యక్షుడు సమతం వేంకటేశ్వర రావు,సంఘ పెద్దలు కనకం పెద్ది రాజు,సమతం శివ తదితరులు మాట్లాడారు. చేనేత వర్గానికి చెందిన కుల భాందవ్యలు అందరూ కలిసి కట్టుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గోరు లింగరాజు,కొమ్మని రాజు, ఊటుకూరి దుర్గాప్రసాద్ బళ్ళ భవాని ప్రసాద్, ద్వారా పార్థసారథి.బల్ల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వాలీబాల్ కిట్స్ పంపిణీ

కైకలూరు, మేజర్ న్యూస్: "అఖిల భారతీయ యాదవ యువజన రాష్ట్ర అధ్యక్షులు బూరుబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బోయిన రాజేష్ పుట్టినరోజు సందర్భగా వేమవరప్పాడు గ్రామంలో ఎం పి యు పి స్కూల్ విద్యార్థులకు వాలీబాల్ నెట్ మరియు స్కిపింగ్,రింగ్స్ విద్యార్థులకు అందించారు. అనంతరం శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చదువులతో పాటు ఆట పాటలతో ముందుకు వెళ్ళాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అలాగే మీ చదువులకు ఎలాంటి అవసరం వచ్చిన నేను మీకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బోయిన గోవర్ధన్, చేబోయిన శ్రీనువాస రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

– ఉపాధ్యాయులపై మండిపడ్డ ఐటిడిఎ పిఓ సూర్య తేజ

బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ : విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటానని ఐటీడీఏ పీవో మల్లవరపు సూర్యతేజ హెచ్చరించారు. మండలంలోని మారుమూల ప్రాంతంలో ఉన్న గిరిజన బాలికల పాఠశాలను శనివారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల హాజరు పట్టీలను రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో 138 మంది విద్యార్థులకు 58 మంది మాత్రమే ఉండడం పై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల పున ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు విద్యార్థులు రాకపోవడంపై మండిపడ్డారు.

విద్యార్థులు రాకపోవడానికి కారణాలను ఎందుకు తెలుసుకోలేదని సిబ్బందిని ప్రశ్నించారు. నూరు శాతం విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలకు రాని విద్యార్థులను వెంటనే పాఠశాలకు తీసుకురావాలన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

పెదవేగి,మేజర్ న్యూస్: పెదవేగి మండలం కొప్పులవారిగూడెం గ్రామం మరియు నాగన్నగూడెం గ్రామాలలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ అందజేసిన పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ .కొప్పులవారిగూడెం టిడిపి సీనియర్ నాయకులు కామిరెడ్డి మురళి. ఎంప్రసాద్,సతీష్ సీతారామయ్య, గ్రామ టిడిపి అధ్యక్షులు ముసునూరు రమేష్ ఆధ్వర్యంలో శని వారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు తనగాల శ్యామ్ బాబు.పరసా రామ్మోహన్.ఆర మళ్ళ చైతన్య.పూర్ణగంటి రాము.తనగాల పవన్.తనగాల వెంకటరమణ.చిన్న రాములు జొన్నకూటి జాన్.యర్రా నవీన్ తాదిగడప రామ్ బాబు.ముసునూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

పోషకాహార లోపంలేని చిన్నారులే లక్ష్యం : పీడీ పద్మావతి

పెదవేగి,మేజర్ న్యూస్: పోషకాహారలోపం కారణంగా మాతృ. శిశు మరణాలు సంభవిస్తుంటాయని, అలాంటి పరిస్థితినుంచి తల్లీ,బిడ్డలను సంరక్షించే బాధ్యతను మరింత శ్రద్ధతో నిర్వర్తించాలని మహిళా శిశు సంక్షేమశాఖ పీడీ పీవీఎల్.పద్మావతి అన్నారు. మాతృ, శిశు మరణాలను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలద్వారా కృషి చేస్తోందని ఆమె చెప్పారు. పెదవేగిలో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన పీడీ చిన్నారులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. క్రమం తప్పకుండా మెనూలో సూచించిన విదంగా ఆహారాన్ని అందించాలని, పిల్లల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా కృషి చేయాలని ఆమె తెలి పారు. సీడీపీవోలు కె.విజయలక్ష్మి, ఎంఎస్.రాజశేఖర్, ఏవో వి.మల్లిక, సూపర్వైజర్ సీహెచ్పార్వతి, అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణవేణి, అనూరాధ, మల్లిక పాల్గొన్నారు.

అతిసార,డెంగ్యూ నివారణకు చర్యలు : డీపీఓ

ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక జిల్లా గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ రాజ్ సిబ్బందితో శనివారం సీజనల్ వ్యాధులపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతూ ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంకులను క్రమం తప్పకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయించి పంచాయతీ సెక్రటరీ ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాల్సి ఉందన్నారు. త్రాగునీటి శాంపిల్స్ సంబంధిత ల్యాబ్ నందు టెస్టింగ్ జరుగుతుందో లేదో పర్యవేక్షించాలి అన్నారు. ఓ.హెచ్.ఆర్.ఎస్ ట్యాంక్ స్టైయిర్ కేస్ ప్యానల్స్ ఖాళీలు లేకుండా మరమ్మతులు చేయించాలన్నారు. ఈవోపీఆర్డి పంచాయతీ సెక్రెటరీ ప్రతిరోజు గ్రామాలలో పారిశుభ్రతను మానిటర్ చేయాలని ఆదేశించారు. ఏ గ్రామంలో చూసిన రోడ్లు వెంబడి చెత్త డంపింగ్ యార్డను తల్పిస్తుందని పంచాయతీ సెక్రటరీ పర్యవేక్షణ కొరవడిందన్నారు. పంచాయతి సెక్రటరీ, ఈఓపిఆర్డి ఏ ఏ ప్రాంతాల్లో చెత్త పోగుపడుతుందో గ్రహించి తరలింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు 'స్టాప్ డయేరియా కాంపెయిన్ నినాదంతో డయేరియా నియంత్రణపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగితుందని. స్టాప్ డయేరియా కాంపెయిన్ కార్యక్రమం విజయవంతం చేయడానికి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ జిల్లాస్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసారని డిపిఓ తెలిపారు.కార్యక్రమంలో డి..యల్.పి.ఓలు చంద్రశేఖర్, రాజావుల్లా, విస్తరణ అధికారి సరళ తదితరులు పాల్గొన్నారు.

మానవత సేవలు అభినందనీయం

భీమడోలు,మేజర్ న్యూస్ : భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం ప్రభుత్వం కల్పిస్తున్న వసతులకు అదనంగా దాతలు మరిన్ని వసతులను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమని సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు డాక్టర్ ఎన్ .సునీత అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విశ్రాంత న్యాయ కార్యదర్శి వట్టి వీర వెంకట సత్యనారాయణ శత జయంతి పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం ఆయన కుమారులు, స్వచ్ఛంద సంస్థ మానవత భీమడోలు యూనిట్ అధ్యక్షులు వట్టి సుగుణాకర్ భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రానికి గంటకు వంద లీటర్ల సామర్థ్యంతో శుద్ధిచేసిన జలాలను తాగునీటిగా అందించే ఫిల్టర్ ను, ఇదేవిధంగా సామాజిక కార్యకర్త, ఉపాధ్యాయులు మండే సుధాకర్ పనిచేసే. జె ఎం ఎం పురం .ఎంపిపి ప్రాథమిక పాఠశాలకు వేలాది రూపాయల విలువ గల ఫర్నిచర్ ను కేటాయించారు. భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం, జెఎం ఎం.పురం పాఠశాలకు కేటాయించిన ఫిల్టర్,ఫర్నిచర్ ను ఆయా సంస్థల బాధ్యులు డాక్టర్ ఎన్.సునీత, మండే సుధాకర్లకు వట్టి సుగుణాకర్ మానవత సంస్థ,భీమడోలు యూనిట్ ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ఫిల్టర్ యూనిట్కు మానవత జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పక రాంబాబు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్ర పర్యవేక్షకులు డాక్టర్ ఎన్.సునీత మానవత సంస్థ జిల్లా కార్యవర్గ సభ్యులు రామిశెట్టి గంగాధర రావు,తుమ్మల వెంకట ఉమామహేశ్వరరావు, భీమడోలు యూనిట్ సభ్యులు జి రమణ శంకర్, పంచకర్ల సత్యనారాయణ, గంధం వెంకట్రావు తోపాటు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అశ్విని, డాక్టర్ ఆనంద్, డాక్టర్ రష్మీ పాల్గొన్నారు.

కన్నాపురంలో మన అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం

కొయ్యలగూడెం,మేజర్ న్యూస్: ఐసిడిఎస్ ప్రాజెక్టుపరిధి కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామంలో "బడిబాట " కార్యక్రమంలో భాగంగా మన అంగన్వాడీ పిలుస్తుంది అనే కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ నయోమి రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలలో మూడు నుంచి ఐదు సంవత్సరాలు లోపు పిల్లలకు ఆటపాట ద్వారా విద్యను అందించి,పిల్లలను సమగ్ర అభివృద్ధి చేసి వారికి ఐదు సంవత్సరాలునిండిన తర్వాతపై చదువులకు పంపించుటకు అంగన్వాడీల నుండి వారికి ధ్రువపత్రాలు అందజేస్తున్నామని నయోమి రాణి తెలిపారు. ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.కె. రఫీ,ఎస్.గోపిశ్రీనివాస్,అంగన్వాడిటీచర్లుశారద,ప్రభావతి, మరియమ్మ, గంగారత్నం, వరలక్ష్మి, వర్కర్లు,చిన్నారులతల్లులు, పాల్గొన్నారు.

బ్రెస్ట్ క్యాన్సర్ రోగికి మానవత రూ.3,500 సహాయం

కొయ్యలగూడెం,మేజర్స్యూస్: మండలంలో దిప్పకాయల పాడు గ్రామానికి చెందిన యాతం నాగమణి బ్రెస్ట్ క్యాన్సర్తో బాధపడుతూ ఇంటి వద్దనే ఉండి చికిత్స పొందుతున్న ఆమెకు కొయ్యలగూడెం మానవతా సంస్థ సభ్యులు3500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవడానికి పలు స్వచ్ఛంద సేవా సంస్థల వారు ముందుకు రావాలని సంస్థ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షులుబొమ్మమోహన్ రావు,మందపాటి.రామకృష్ణ, ముప్పనపల్లి. వెంకటేశ్వర రావు, గిద్దె మోహన్ రావు,తిగిరిపల్లి చంటి,కాళింగి సత్యనారాయణ, ముప్పిడివెంకట్రావు,ఏ.వి. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ వార్షికోత్సవములు

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: చిన్నవెంకన్న ఆలయా నికి ఉప ఆలయమైన ఈస్ట్ ఎడవల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ21వ వార్షికోత్స వంపురస్కరించుకొని శనివారం ఉదయం అంకురార్పణ పూజారికాలునిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకునితీర్థ ప్రసాదాలు సేకరించారు.

బాలల సంరక్షణ కార్యాక్రమాలపై సమీక్ష

ఏలూరు,మేజర్ న్యూస్: రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్. జె.రాజేంద్ర ప్రసాద్ జిల్లా బాలల సంరక్షణ యూనిట్ కార్యాలయము నందు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా బాలల సంరక్షణ అధికారి డా.సి.హెచ్.సూర్య చక్రవేణి సమావేశానికి అధ్యక్షత వహించారు. జిల్లా బాలల సంరక్షణ కార్యాలయం ద్వారా ఇప్పటివరకు బాలలసంరక్షణచేసిన కార్యక్రమాలు,అందించబడుతున్న కార్యక్రమాలు అదేవిధంగా తీసుకున్న చర్యలు గురించి తెలియజేశారు. ముఖ్య అతిథి డాక్టర్ జె.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సిబ్బంది కూడా బాలల సంరక్షణ విషయంలో నిబద్ధతతో పనిచేస్తూ బాలలకు సత్వర న్యాయం అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ సమీక్ష సమావేశనందు డిస్ట్రిక్ ప్రొబిషన్ ఆఫీసర్,చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ నోడల్ ఆఫీసర్ అయినటువంటి జె.దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

24న గురుకుల పాఠశాలలో రాతపరీక్ష

పెనుగొండ,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న పెనుగొండ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల (బాలికలు) నందు మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు ఈనెల 24న ఉదయం 11 గంటలకు రాత పరీక్ష నిర్వహిస్తున్నామని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్తేర్ క్విని వెల్లడించారు.

మొత్తం గురుకులంలో ఈ విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో 41 సీట్లు ,7వ తరగతి లో 3సీట్లు ,8వ తరగతిలో 3 సీట్లు ,9 వ తరగతిలో 5 సీట్లు ఉన్నా యని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు 9550402822 నెంబర్లో సంప్రదించాలని కోరారు.

పేకాట శిబిరంపై పోలీసులు దాడి

జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ : పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి చంద్రశేఖర్ తెలిపారు .శనివారం ములగలంపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో దాడి చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుండి 50 వేల 50 రూపాయలు నగదు ,ఆరు ద్విచక్ర వాహనాలు ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థునిలకు డయాబెటీస్పై అవగాహన

ఏలూరు,మేజర్స్యూస్: ప్రజల ఆరోగ్య సమస్యలు వాటి కోసం వ్యక్తిగతంగా, సామూహికంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణోపా యాలు, వ్యాధి యాజమాన్య పద్ధతులు మొదలైన వాటిపై అవగాహన పెంపొందించుకోవచ్చని ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ అన్నారు. స్థానిక సెయింట్ థెరీసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో న్యూట్రిషన్ విభాగం మధుమేహ వ్యాధి పై అవగాహన సదస్సు జరిగింది. ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మేర్సీ మాట్లాడుతూ విద్యార్థునిలు డయాబెటీస్ గురించి, దానిలోని రకాలు, గుర్తించడానికి ఏ లక్షణాలు దోహద పడతాయి,ఏ రకంగా నివారించాలి ఎలాంటి భోజన నియమాలు పాటించాలో నాటక రూపంలో ప్రదర్శించారు. అనంతరం డా.జ్యోతి పాల్ న్యూట్రిషన్ విభాగధిపతి మాట్లాడుతూ ప్రతిన్యూట్రిషన్ విద్యార్థి ఒక యోధుడులాగా మధుమెహన్నిగుర్తించి అరికట్టడంలో తమవంతు బాధ్యత వహించాలని సూచించారు.ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఫాతిమా డిగేల్,తదితర అధ్యాపక సిబ్బంది,విద్యార్థినిలు పాల్గొన్నారు.

హోంగార్డ్ సంక్షేమ నిధుల నుండి చెక్కులు అందజేత

ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి పోలీస్ ప్రధాన కార్యాలయం ఛాంబర్లో ఏలూరు జిల్లా హోంగార్డ్ యూనిట్ నందు పనిచేస్తున్న హోమ్ గార్డ్ 916 ఎస్.దుర్గ ప్రసాద్ గత ఏడాది జనవరి 15వ తేదీన అనారోగ్య కారణంతో మరణించినందున వారి భార్య అయిన దుర్గాకి రూ.5,లక్షల41వేల040లు చెక్కును హోంగార్డ్ సంక్షేమ నిధుల నుండి జిల్లా ఎస్పీ అందజేశారు. ఏలూరు హోంగార్డ్ యూనిట్ నందు పనిచేస్తున్న సిహెచ్ పుల్లారావు హోంగార్డ్ నెంబర్ 230 భీమవరం సబ్ యూనిట్లో పనిచేస్తూ గత ఏడాది సెప్టంబర్ 7వ తేదీ హోంగార్డ్ యూనిట్ నుండి రిటైర్డ్ అయిన నేపథ్యంలో శనివారం ఎస్పీ సిహెచ్ పుల్లారావుకు రూ.5,43,150 లు చెక్కును జిల్లా ఎస్పీ అంద చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చనిపోయిన హోంగార్డ్ కుటుంబానికి ఏదైనా సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించే నిమిత్తంగాతగినచర్యలు తీసుకుంటా మని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఏ.అర్.అర్.ఐ.పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి - వైస్ ఎంపీపీ

సర్పాపురం రూరల్,మేజర్ న్యూస్: ప్రభుత్వ రంగ విద్యాసంస్థల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉంగరాల రమేష్ నాయుడు అన్నారు. శనివారం వేములదీవి వెస్ట్ పంచాయతీ ఎలమంటరే పాఠశాలలో స్టూడెంట్ కిట్స్ను విద్యార్థులకు అందజేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు సర్పంచ్ ఒడుగు యేసు అధ్యక్షత వహించారు. సభలో రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండేటి రామకృష్ణారావు, అడ్డాల శ్రీనివాస్, కొండేటి శ్రీనివాస్, ఉంగరాల నాగేశ్వరరావు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జంతు సంరక్షణ ప్రతిఒక్కరి నైతిక బాధ్యత

భీమవరం,మేజర్న్యూస్: జంతు సంరక్షణ ప్రతిఒక్కరి నైతిక బాధ్యత అని,జంతువులను హింసిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా కే మురళీకృష్ణ అన్నారు. జిల్లా సంక్షేమ సంఘం, జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సిఎస్ఎన్ కళాశాలలో ప్రపంచ జంతు హక్కుల పరిరక్షణ వారోత్సవాలలో భాగంగా కళాశాల కార్యదర్శి చిడే సత్యనారాయణ అధ్యక్షతన సదస్సు ర్యాలీ నిర్వహించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ జంతువుల సంక్షేమం కోసం ప్రభుత్వం జంతు హింస నివారణ చట్టం తెచ్చిందని, ఆ చట్టాన్ని ప్రతి పౌరుడూ తప్పక తెలుసుకోవాలన్నారు. పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాజాఫర్ హుస్సేన్ మాట్లాడుతూ జంతువులు, పక్షులను, నీటిలో జీవించే జీవులను హింసించినా చట్టప్రకారం జంతు సంక్షేమ బోర్డు శిక్షిస్తుందని, జంతువుల పట్ల జాలి, దయ,కరుణ చూపాలని, ఆహారం, తాగునీరు అందించాలన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగనిరోధక మాత్రలు వేయించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సకుమళ్ళ సత్యనారాయణ,లయన్స్ క్లబ్ పట్టణ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, అధ్యపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు జరిగే జయహో యోగాను విజయవంతం చేయండి

ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక ఏ.ఎస్.ఆర్ స్టేడియం మార్నింగ్ వాకర్స్ అధ్యక్షులు ఎస్.ఎం అక్బర్ మాట్లాడుతూ ఈనెల23వ తేదీన ఆదివారం ఉదయం 7గంటల నుండి పేరయ్యకోనేరు, రామకోటి ప్రాంగణంలో ప్రారంభమయ్యే యోగా ప్రదర్శనను తిలకించి, అనుసరించడానికి ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని స్థానిక ఏ.ఎస్.ఆర్ స్టేడియం మార్నింగ్ వాకర్స్ అధ్యక్షులు ఎస్.ఎం అక్బర్ కోరారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జయహో యోగ కార్యక్రమాన్ని ఫ్లాష్ టీం ఆధ్వర్యంలో సుమారు300 మంది శిక్షణ పొందిన విద్యార్థులచే ప్రదర్శన జరుగుతుందన్నారు.ఈకార్యక్రమానికి శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి) ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.

పానకాల రాయ రామ మోహన్ క్లబ్చే పుస్తకాల బహుకరణ

పాలకొల్లు,మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల,పెదగరువు, అంగన్ వాడీ కేంద్రాలలో విద్యనభ్యసిస్తున్న 44 మంది విద్యార్థులకు పానకాల రాయ రామ మోహన్ క్లబ్ అధ్యక్షులు గాదె వి వి సత్యనారాయణ,కోశాధికారి చొడిశెట్టి జ్ఞాన శంకర్ ద్వారా నోటు పుస్తకాల బహూకరణ జరిగింది. విద్యార్థులు అందరూ ఈ పుస్తకాలను చక్కగా వినియోగించుకొని, బాగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు నిల్లా సురేష్ బాబు, రాయపూడి భవానీ శంకర ప్రసాద్,పంపన లక్ష్మీనారాయణ, అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, తల్లితండ్రులు పాల్గొన్నారు. దాతలకు కృతజ్ఞతలు.

మిస్సింగ్ కేసు పై స్వయంగా రంగంలోకి దిగిన ఉప ముఖ్యమంత్రి

ఏలూరు,మేజర్ న్యూస్: విజయవాడలో చదువుకుంటున్న తన కుమార్తె మైనర్ అనీ ఆమెను ప్రేమ పేరిట ట్రాప్ చేసి కిడ్నాప్ చేశారని,గత తొమ్మిది నెలలుగా ఆమె జాడ తెలియడం లేదని భీమవరం నుంచి వచ్చిన శివకుమారి అనే బాధితురాలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముందు కన్నీటితో మొరపెట్టుకుంది. మాచవరం పోలీస్ స్టేషన్లో దీనిపై ఫిర్యాదు చేశామని, తమ కూతురు జాడ తెలిసినా పోలీసులు స్పందించడం లేదని వేదన చెందారు. జాడ తెలిశాక కూడా తమ బిడ్డను తమకు అప్పగించడం లేదని తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని పరిశీలించిన వెంటనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాచవరం సీఐకు ఫోన్ చేసి కేసు వివరాలు తెలుసుకున్నారు. దీనిపై చర్యలకు ఆదేశించారు. పార్టీ నాయకులను, బాధితులను పార్టీ ఆఫీస్ వాహనంలోనే మాచవరం పోలీస్ స్టేషన్కు పంపించారు.

విద్యార్థుల హాజరుపై హెచ్ఎంలు దృష్టి పెట్టాలి

ఏలూరు,మేజర్స్యూస్: ఏలూరు రూరల్,అర్బన్ మండలాల ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. 2024 -25 విద్యా సంవత్సరానికి సంబంధించిన అనేక అంశాలను మండల విద్యాశాఖ అధికారులు ఆర్ రవి ప్రకాష్,ఆర్ రంగయ్య వివరించారు. పాఠశాలల ప్రగతి సాధించాలంటే విద్యార్థుల హాజరుపై ప్రధానంగా ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలని కోరారు. నేను బడికి పోతా కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అందరూ బాధ్యతగా చేపట్టాలని, మధ్యాహ్న భోజన పథకమైన పీఎం పోర్షన్ అభియాన్ సమర్థవంతంగా నిర్వహించాలని 5 నుండి 14 సంవత్సరం గల విద్యార్థులందరూ విధిగా బడిలో ఉండేటట్లు ఉపాధ్యాయులు అందరూ బాధ్యతగా నిర్వహించాలని కోరారు.

పదవీ విరమణ పొందిన హోంగార్డ్ యర్రా బాలస్వామికి సత్కారం

ఏలూరు,మేజర్ న్యూస్: గౌరవప్రదంగా అహర్నిశలు కృషి చేసి, ప్రజలకు ప్రభుత్వానికి సేవలు అందించడం అదృష్టమని ఏలూరు జిల్లా హోంగార్డ్స్ ఏ.ఆర్.ఆర్.ఐ పవన్ కుమార్ అన్నారు. ఏలూరు జిల్లా హోంగార్డ్ శాఖ జంగారెడ్డిగూడెం పరిధిలో పని చేసిన యర్రా బాలస్వామి (హోంగార్డ్ 170) గత 35 సంవత్సరాలుగా పోలీస్ డిపార్ట్మెంట్లో ఎనలేని సేవలు చేశారు. పదవీ విరమణ సందర్భంగా శనివారం ఏలూరు ఏ ఆర్ ఆఫీస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏ.ఆర్.ఆర్.ఐ పవన్ కుమార్ని ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని. ఎన్నో సవాళ్లతో కూడుకుని ఉన్న పోలీసు ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి, పోలీస్ శాఖలో ఎక్కువ కాలం పనిచేసి సేవలు అందించడం అభినందనీయం అని అన్నారు. పదవి విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని సూచించారు. ఆర్ఎస్ఐ భాస్కరరావు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఉద్యోగులకు శాఖపరమైన బెనిఫిట్స్ వారికి, వారి కుటుంబ సభ్యులకు సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకుంటామని,పెన్షన్, తదితర బెనిఫిట్స్ అంశాలను పై అధికారుల దృష్టికి తెలియ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చిన్నారావు, కార్యాలయ సిబ్బంది,తోటి హోంగార్డ్స్ పాల్గొన్నారు.